కర్నూలు I నంద్యాల
వార్త

21 జనవరి 2023 | శనివారం | పేజీలు 4

## గిరిజనులకు అటవీహక్కుల చట్టప్రకారం..

# పట్టాభూములివ్వాలి..

- గిరిజన తాండాలకు ఒక డాక్టర్, సందర్శించేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలి
- గిరిజన సమస్యలు తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా అధికారుల ఉదాసీనత వైఖరీపై అగ్రహం
- ఉపముఖ్యమంత్రి, గిరిజనశాఖమంత్రి రాజన్నదొర





**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త:**
నందా ్యల జిల్లా పరిధిలోని గిరిజనులు 53 వేల మంది నివసిస్తున్నారని వీరందరికి అధునిక సౌకర్యాలతో పాటు విద్య, వైద్య, ఆరోగ్యం, తాగునీటి వసతి, విదు ్యత్ సౌకర్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అధికార యంత్రాంగం కృషిచేయాల్సి న అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ పేర్కొన్నారు. 42 చెంచుగూడెల్లో అభివృద్ధి, రోడ్ల సౌకర్యాలకోసం ప్రధాన మంత్రి సడక్ యోజన పథకాన్ని అధికారులు సద్వినియోగం చేసుకోవాలని వాటి ద్వారా గిరిజన పుత్రులకు సమాజంతో ప్రత్యక్షబంధం పెరిగి వారి జీవనశైలీలో మార్పువస్తుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధ్యక్షతన ఏర్పాటు అయిన గిరిజనులతో ముఖాముఖీ సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో గిరిజన సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గిరిజన మహిళలకు వివిధ అభివృద్ధి పథకాల కింద రూ.4.16 కోట్లు అస్సెస్ పథకం కింద పంపిణి చేసినట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో అటవీహక్కుల చట్టం కింద అడవి మీద అధారపడే గిరిజనులందరికి సుస్థిర వ్యవసాయం చేసుకునేలా పట్టాలు ఇచ్చామని తెలిపారు. జిల్లాలో 42 చెంచుగూడెలకు తాగునీరు, విద్యుత్, వైద్యం కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపముఖ్యమంత్రి, గిరిజనసంక్షేమశాఖ మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ గిరిజనుల కోసం ఈరాష్ట్ర ప్రభుత్వం ఎన్నోసంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన నియోజకవర్గమైన పాడేరుకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ గిరిజనుల సంక్షేమం కోసం సమావేశం ఏర్పాటు చేశారని అనంతరం మంత్రిగా ఆయనే ప్రమాణం చేయించారు. అటవీభూములు సాగుచేసుకున్న గిరిపుత్రులకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం ద్వారా భూ పట్టాలు అందించడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యదోరణి విడనాడాలని, జిల్లా కలెక్టరు, డిఎఫ్ఓ, ఐటిడిఏ పిఓలు కలిసి సమావేశం ఏర్పాటుచేసుకొని పట్టాలతో పాటు పలు సమస్యల అర్జీలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు అదేశించారు. తిరిగి గిరిజనుల కోసం పాణ్యం మండలం నెరవాడలో జరిగిన గిరిజన సభ్యుల ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జీ మంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గిరిజనుల కోసం ఎన్నో సంక్షేమపథకాలు అమలుచేశారని ఈప్రాంతం లోని గిరిజనులు మరింత అభివృద్ధి సాధించేందుకు వారి పిల్లలు చదువులో రాణించేందుకు సంక్షేమపథకాలైన అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, వసతిదీవెనతో పాటు పలు పథకాలను అమలవుతున్న తీరును వివరించారు. స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో గిరిజన పాఠశాలలు ఎక్కడెక్కడో మారుమూల ప్రాంతాల్లో ఉండేవని మహానందిలో ఉన్నటువంటి పాఠశాలకు స్థల సమస్య ఏర్పడింది అనాటి జిల్లా కలెక్టరు కొప్పెర రాజు సహకారంతో నేను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పాణ్యం మండల సమీపంలో 3 పాఠశాలల ఏర్పాటుకు స్థల సేకరణ చేశామని పేర్కొన్నారు. ఈపాఠ శాల, కళాశాలల్లో ఒక కులానికే కాకుండా ఎస్టీ కులానికి చెందిన వారికి కూడ ఈపాఠశాలలో అడ్మిషన్‌సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు తగినట్లుగా ఉపాధ్యాయ సిబ్బందిని నియమించాలని తాండాలలోని పలు సమస్య లను సభాముఖంగా మంత్రి దృష్టికి తెచ్చారు. రాష్ట్ర గిరిజనశాఖ ప్రిన్సిపల్ సె క్రెటరీ కాంతిలాల్ దండే మాట్లాడుతూ గిరిజనులకు ఉపాధిహామి పథకం పనులు 100 నుంచి 200 రోజులకు పెంచేందుకు కేంద్ర, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. అటవీభూముల వ్యవహారంలో చట్టం ద్వారా గిరిజనులకు భూహక్కు పత్రాలు ఇచ్చేందుకు ప్రణాలికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రస్తావించిన అంశాలను పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో దాడులు.. హత్యలే..!

- బిజెపి నాయకులపై దాడులకు వ్యతిరేకంగా జిల్లాలోని.. అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు..!



**కర్నూలు జిల్లా పరిషత్, జనవరి 20, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి పాలనలో దాడులు.. హత్యలు తప్ప అభివృద్ధి శూన్యమని, ప్రశ్నించిన బిజెపి నాయకులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమని బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర విమర్శించారు. శుక్రవారం కర్నూలు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా కర్నూలు జిల్లా పరిషత్ ఆవరణంలోని కర్నూలు అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా కార్యదర్శి నరసింహ వర్మ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి నాయకులకు రౌడీయిజం, అధికార దర్పమే తప్ప హక్కుగా భావించి పోలీసులు తమ సైన్యంగా, చట్టం తమ చుట్టంగా భావించి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు బలపడుతున్నట్లు కనిపించిన గ్రామాల్లో వారిపై దాడులు చేయడం, కేసులు పెట్టించడం మరికొందరిని చంపుతూ, బాధితులపైనే కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్ యంత్రాంగం చూస్తూ మౌనం వహించడం దారుణమన్నారు. జిల్లాలో ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితులు మరింత క్షీణించే హత్యలు జరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అధికార బలం చూసుకుని భూకబ్జాలు, పేకాట, లిక్కర్ వ్యాపారం పెరిగిపోతుందన్నారు. మంత్రాలయం మండలం నదిచాకి గ్రామంలో శివనారాయణ అనేబిజెపి నాయకుడిని రామన్న గౌడ్ అతని అనుచరులు కిరాతకంగా హత్య చేశారన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కోటి యాదవ్‌పైన దాడి చేశారన్నారు. ఈ దాడిలో అతని చేయి విరిగిపోయినా వైసిపి కార్యకర్తపై ఎందుకు కేసు నమోదు చేయకపోగా తిరిగి బిజెపి నాయకులపైనే కేసు నమోదు చేయడం శోచనీయమన్నారు. గత ఆరు నెలలుగా పని గట్టుకుని బిజెపి నాయకులపై, కార్యకర్తలపై వైసిపి నాయకులను దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే జిల్లాలో పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం నిద్రమత్తు వీడి శాంతి భద్రతలు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలింగ నర్సింహవర్మ, ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు హవిలాన్‌బాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు జి.మాలతి, సంచారజాతుల రాష్ట్ర కన్వీనర్ అరబోలు చ ంద్రశేఖర్, పూసల మురళినాయుడు, లక్ష్మన్‌నాయుడు, గోవిందు, నాగేశ్వరరావు, గీతా మాధురి, జ్యోతిరెడ్డి, జిల్లా ఎస్సీ మోరా ్చ అధ్యక్షులు శ్రీనివాసులు, సోషల్‌మీడియా కన్వీనర్ రఘు, కార్యకర్తలు వెంకటేశ్వర్లు, భగత్, మధుగౌడ్, బుజ్జి, రామకృష్ణ, శ్రీనివాస ఆ చారి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో మారందొడ్డి..

# దంపతుల ఆత్మహత్య

- ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకున్న యువదంపతులు
- గ్రామంలో నెలకొన్న విషాదఛాయలు

**సిబెళగల్, జనవరి20, ప్రభాతవార్త:**
సిబెళగల్ మండలం మారందొడ్డి గ్రామానికి చెందిన వడ్ల పద్మచారి(28), మౌనిక(21)అనే యువ దంపతులు గురువారం హైదరాబాద్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామానికి చెందిన వడ్ల ఈరన్న, సరోజమ్మ దంపతులకు ఉన్న ఒకే ఒక కుమారుడు పద్మచారికి ఇదే మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామానికి చెందిన మౌనికతో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. వివాహ అనంతరం వారిరువురు హైదరాబాద్‌లో కార్పెంటర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కుటుంబ పోషణకు, ఇంటి అవసరాలకు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, హైదరాబాద్‌లోని పలు ఫైనాన్స్ సంస్థల దగ్గర లక్షల రూపాయలలో అప్పు చేశాడు. ఆర్థిక సమస్యలు వెంటాడడంతో భార్యభర్తలు ఇద్దరు హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలోని తమ నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గురువారం ఉదయం బంధువులు ఇంటికి వెళ్లి తలుపు తట్టగా వారి నుంచి స్పందన రాకపోవడంతో అనుమానంతో తలుపులు బద్దలుకొట్టి ఇంటిలోకి వెళ్లి చూడగా అప్పటికే పద్మచారి, మౌనికలు విగతజీవులై పడి ఉన్నారు. విషయాని ్న స్థానిక పోలీసులకు తెలపడంతో వారు కేసు నమోదుచేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను స్వగ్రామమైన మారందొడ్డి గ్రామానికి శనివారం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ ్యలు తెలిపారు.



## టీజీబీ యూత్ క్యాలెండర్ను ఆవిష్కరించిన టీజీ వెంకటేష్, టీజీ భరత్..



**కర్నూలు, జనవరి 20, ప్రభాతవార్త :**
టీజీబీ యూత్ ఆధ్వర్యంలో రూపొందించిన టీజీవీబీ నూతన సంవత్సరపు క్యాలెండర్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, టీజీబీ యూత్ అధ్యక్షులు టీజీ భరత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిజిబి యూత్ నాయకులు రవి, యూనుష్ భాష, గణేష్, టిడిపి నాయకులు అబ్బాస్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీబీ యూత్ నాయకులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా దశాబ్దాలుగా టీజీవి కుటుంబం నిరంతరం ప్రజలకు సేవలు చేస్తుందని వివరించారు. కర్నూల్ నగరంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా ,రాజ్యసభ సభ్యులుగా టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని వివరించారు. గత ఎన్నికల్లో యువనేత టీజీ భరత్ దురదృష్టవశాత్తు ఓటమి చెందడంతో కర్నూలు అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువనేత టీజీ భరత్ ను గెలిపించడం ద్వారా కర్నూలు మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. టీజీబీ యూత్ ఆధ్వర్యంలో నగరంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు.

## బాలకార్మిక చట్టాలు ఎక్కడా..?

- కోట్లాది రూపాయల నిధులు ఏమవుతున్నాయి

**నంద్యాల విద్య, జనవరి 20, ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లా కేంద్రం ఏర్పడిన తరువాత బాలకార్మికుల కోసం పలువురు అధికారులను నియమించారు. వీరు ఏమాత్రం విధులపట్ల నిర్లక్ష్యం వహించడంతో బాలకార్మికులు రోడ్ల వెంట చెత్త చేదారాలు ఎరుకుంటూ ఉన్నారు. శు క్రవారం రాష్ట్ర గవర్నర్, మంత్రులు, అధికారులు పర్యటిస్తున్న ఆటోనగర్ ప్రాంతంలో ఉన్న ఓవర్‌బ్రిడ్జి ప్రాంతంలో కిందిబాగాన చెత్తా చేదారాన్ని ఏరుకుంటున్న చిన్నారులు ప్రభాతావార్త కంట పడ్డారు. బాలలు 14 సంవత ్సరాల వరకు నిర్భంధ విద్యను అభ్యసించాల్సి ఉంటుంది. చదువుకోవాల్సి న వయసులో పేదరికం మూలంగా వారు అనేక అగచాట్లు, అవస్థలు ఎదుర్కొంటున్నారు. భారతరాజ్యాగం జనవరి 26వ తేది 1950 సంవత ్సరంలో అనేక ప్రకరణాలతో ప్రాథమిక హక్కులు, అదేశసూత్రా లకు రాజ్యాంగ బద్దంగా స్థానం కల్పించడం జరిగింది. 24వ ప్రకరణ ప్రకారం 14 సంవత ్సరాలలోపు బాలబాలి కలను కర్మాగారాల్లో, పనుల్లో పెట్టకూడదు. బాలకార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. కొన్ని పాఠశాలలు నామమాత్రంగా ఏర్పాటు చేసి అధికారులు నిధులు స్వాహాచేశారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని సుద్దలపేటలో ఒక పాఠశాల లేకున్నా ఉన్నట్లుగా రికార్డులు చూపించి సుమారు రూ.8 లక్షలు నిధులు స్వాహా అయ్యాయన్న అరోపణలతో అధికారులు ఉన్నారు. విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోకుండా కొంతమంది మధ్యదళారులు వ్యవహారిస్తున ్నట్లు వినిపిస్తున్నాయి. పట్టణంలో బాలకార్మికులు వివిధ హోటల్స్ లో , టీస్టాల్స్‌లో, కిరాణం దుకాణాల్లో పనిచేస్తున్నారు. అధికారులు తూతుమంత్రంగా దాడులు చేసి అనంతరం వారిని వదిలివేస్తున్నట్లు అరోపణలున్నాయి. లేబర్ కమిషన్, బాలకార్మిక వ్యవస్థ పనితీరుపై అధికారులు ప్రతే ్యక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## విశ్వసనీయతను కోల్పోతున్న..

# జర్నలిజం..!

: వాస్తవాల పాతర 25ఏళ్ళ కిందటే మొదలైంది
: విషప్రచారంతో నిజాలను పక్కదోవపట్టిస్తున్నారు
: వ్యక్తుల ఊడిగం మాని వ్యవస్థలపై కక్కుతున్న విషం
: వాలంటరీ వ్యవస్థ అవినీతిపై ఎందాకైనా చాలెంజ్
: ప్రెస్‌మీట్‌లో ఎంపిపి, జడ్పీటిసి, స్టేట్ చైర్మన్‌లు

**డోన్, జనవరి 20, ప్రభాతవార్త**
జర్నలిజానికి చెదుళ్లు పట్టాయని దీనిని భ్రష్టుపట్టిస్తున్నది ఎవరో ప్రజలందరికీ తెలిసిపోతుందని దీంతో మీడియా విశ్వసనీయతను కోల్పోతుందని వైకాపా రాష్ట్ర నేతలు, ఎంపిపి, జడ్పీటిసి, మార్కెట్‌యార్డు చైర్మన్ తదితర ముఖ్య నేతలు అభిప్రాయపడ్డారు. వాస్తవాల పాతరకు 25ఏళ్ళ కిందటే బీజాలు పడ్డాయని ఎన్టీ రామారావును గద్దెదింపడంలో ఒక పత్రిక అవలంభించిన బా ్లక్‌మెయిల్ పాలిటిక్స్ రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని వారు గుర్తుచేసారు. వ్యక్తులకు ఊడిగం చేసే జర్నలిజం రాతలు రాస్తే పర్వాలేదు కాని ఏకంగా వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తూ ఏకంగా రాష్ట్ర ప్రజలందరి నెత్తిన ఒక భారాన్ని మోపే కార్యక్రమాన్ని భుజానికెత్తుకోవడం ఇది ఎటువంటి జర్నలిజంయని వారు దుయ్యబట్టారు. కొన్నిపత్రికలు. మీడియా చానెల్స్ అవలంభిస్తున్న తప్పుడు రాతలు, విషప్రచారాలను ఖండిస్తూ పట్టణంలోని మంత్రి బుగ్గన రాజారెడ్డి స్వగృహంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటుచేసారు. ఎపి మీట్ కార్పోరేషన్ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖరరెడ్డి, జడ్పీటిసి రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామచంద్రుడు, వైఎస్ చైర్మన్ ఓబులాపురం మదన్, వైకాపా ముఖ్య నేతలు టిఇ దినేష్‌గౌడ్, ఆర్‌యి రాజవర్దన్, పోస్ ్ట ప్రసాద్, కురుకుంద హరిప్రకాష్ తదితరులు వాలంటరీ వ్యవస్థ పూర్తిగా అవినీతి మయం అయ్యిందంటూ టిడిపి అధినేత చంద్రబాబు తోపాటు పార్టీ నాయకులు, మీడియా పనిగట్టుకుని చేస్తున్న ప్రచారాన్ని వారు తిప్పికొట్టారు. ఎక్కడైనా వాలంటీర్లు అవినీతికి పాల్పడినట్లు నిరూపించేందుకు ఈ సందర్భంగా చాలెంజ్ చేస్తున్నట్లు చెప్పారు. వాలంటీర్ల నియామకప్పుడు ఒక విదమైన విమర్శలు చేసి తీరా నాలుగేళ్ళ తర్వాత అదే వాలంటీర్లే అన్ని చేస్తున్నారంటూ వారు చేస్తే నిజాలను దాచిపెట్టి పక్కదొవపట్టించేలా తప్పుడు రాతలు, విమర్శలు ఏమిటని వారు ప్రశ్నించారు. దేనికైనా ఒక పరిమితి వుంటుందని దానిని కాదని చంద్రబాబును ప్రజలందరి నెత్తిన పెట్టి ఊరేగించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. చంద్రబాబు హయాంలో పథకాలు జన్మభూమి కమిటీలో పేరుతో ఏవిదంగా పక్కదోవపట్టించారో బహిరంగంగా తేల్చుకుందామాయని సవాల్ చేసారు. మరుగుదొడ్లు, హైసింగ్, ఉపాది తదితర పథకాలద్వారా జరిగిన అవినీతిని ప్రస్తావించలేని వారు వాలంటీర్ల ద్వారా నిస్పక్షపాతంగా లబ్దిదారులను ఎంపికచేస్తూ పార్టీలకతీతంగా నేరుగా బెనిఫిషరీ ఖాతాకే నగదు చేరుతున్న విదానాన్ని తప్పె ఎలా పడతారని ప్రశ్నించారు. భూతద్దం పెట్టి చూసిన పథకాల్లో అవినీతి కన్పించదని వారు స్పష్టంచేసారు. సమావేశంలో వైకాపా నాయకులు సెల్‌పాయింట్ మహేష్, డంకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు హరిప్రకాష్, కుళ్ళాయి, గుమ్మకొండ హనుమప్ప, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విశ్వాసమే విజయానికి నాంది : జయమనోజ్‌రెడ్డి

- క్రీడల్లో రాణించాలని పిలుపు



**ఆదోనిటౌన్, జనవరి20, ప్రభాతవార్త :**
ఆత్మవిశ్వాసంతోనే విద్యలో, క్రీడారంగంలో రాణించేందుకు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు జయమనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కిడ్డీస్ పాఠశాలలో ఆ పాఠశాల డైరెక్టర్‌లు కేశవనారాయణరెడ్డి, చిన్నపురెడ్డి ఆధ్వర్యంలో కిడ్డీస్ పాఠశాల విద్యార్థులకు, క్రీడాకారులకు ఆటల పోటీలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తనయుడు హాజరై క్రీడలను ప్రారంభించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి క్రీడల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం క్రీడాజ్యోతితో మైదానంలో తిరిగి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జయమనోజ్‌రెడ్డి మాట్లాడారు. ఎప్పుడూ చదువు ముఖ్యం కాదని, దీంతో మానసికంగా కుంగిపోతారన్నారు. అప్పుడప్పుడు ఆటలపోటీలతో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు శశరీరక దృఢత్వం, ఏకాగ్రత, ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉత్సా హంగా ఉంటారన్నారు. సెల్‌ఫోన్‌లు పట్టుకోకుండా చదువు, క్రీడలపై ధ్యాస పెట్టాలన్నారు. ఈ పోటీ ప్రపంచలో ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకుంటే అనుకున్నది సాధిస్తామని విద్యార్థులకు సూచించారు. అలాగే బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఆదోని పట్టణానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. పాఠశాల డైరెక్టర్‌లు మాట్లాడుతూ సెలలోన్‌లో గేమ్ ్స ఆడడం వల్ల మెదడుకు మాత్రమే పని ఉంటుందని, మైదానంలో క్రీడలు ఆడడం వల్ల శరీరానికి కూడా పని కల్పించిన వారవుతారన్నారు. దీంతో ఏకాగ్రత, శారీరక దృఢత్వం, మానసికోల్లాసం ఉంటుందన్నారు. అనంతరం ఆటల పోటీలు, నృత్యాలతో చిన్నారులు అలరించారు. ముందుగా క్రీడాకారులు ప్రదర్శించిన మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సన్ని, పెద్దిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దికెరకు పేరు ఇలా వచ్చిందా..!




**మద్దికెర, జనవరి 20,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మదద్ది కెరకు పేరు ఇలా వచ్చిందని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం కసాపురం కొన్ని గ్రంధాలు సేకరించి ఇలా వచ్చిందని తెలియజేశారు. మద్దికెర గురించి కాకుండ రాష్ట్రంలోని వివిధ పుణ్యక్షేత్రాల గురించి సవివరంగా ముద్రించి తెలియజేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే మద్దికెర దేవత మద్దమ్మ..మద్దమ్మంటే మాధవమ్మ..మాధవమ్మ అంటే మాధవి..మాధవి అంటే శ్రీలక్ష్మి..శ్రీలక్ష్మి పాల సముద్రమున పుట్టింది. సముద్రుని గోత్రం భృగుగోత్రం..భృగువంశమున లక్ష్మీ పుట్టింది కావున ఆమెను భార్గవి అంటాం. ఆ నాడు మద్దికెర ప్రాంతం భృగుముని ఆశ్రమంలోనే ఉంది. కసాపురం కశ్యపునిధి. కశ్యపుని పుత్రులైన రాక్షసులు,దేవతలు వీరిని కాశ్యపులు అని అంటారు. విష్ణువును మాధవుడు అని అంటారు. మా అంటే లక్ష్మి..దవుడు అంటే భర్త. లక్ష్మికి భద్ర మాధవుడు. సముద్రుడు తన కూతురగు లక్ష్మిని విష్ణువునకు ఇచ్చి వివాహం చేశాడు. కొత్త దంపతులు కొంతకాలం కశ్యపురంలో ఉన్నారు. అనగా మన కసాపురంలో ఉన్నారు. ఆ సమయంలో భృగుముని ఆశ్రమును చూచుటకు పలుమార్లు వచ్చారు. దానికి కారణం ఆముని ఆశ్రమమంతా చుట్టుపక్కల పెద్దపెద్ద ఉద్యానవనాలు ఉండేవి. నూతన దంపతులు విహారయాత్రలుగా ఈ ప్రాంతానికి వచ్చేడివారు. అలా లక్ష్మీనారాయణులు వచ్చేవారు. నేటి మద్దికెర ప్రాంతం లక్ష్మికి నచ్చింది. మద్దికెర పూర్వనామం మాధవీపురం. ఆమె నుండి అది కూడా పిలువబడింది. భృగువంశమున పుట్టిన క్షీరసముద్రరాజ తనయయైన లక్ష్మీదేవి తన అత్త గు కశ్యపపురానికి తన మగడగు విష్ణువుతో వచ్చుచూ భృగుముని ఆశ్రమమును దర్శించుచూ ఈ నాటి మద్దికెర ప్రాంతమును పదేపదే దర్శించుచూ పూలతోటలు,పక్షుల గానములను, అందమైన ప్రకృతి సౌందర్యమును చూచి పరవశించి పోయేది. ఇచ్చట తనకొక అందమైన విడిది కావలెనని తలచినది. అత్తమామలను అడిగినది. వారు భృగుమునికి విషయం చెప్పగా ఆముని సంతోషంతో ఈ ప్రాంతమును ఆమెకు కానుకగా ఇచ్చారు. లక్ష్మీసంతసించి తనకు నచ్చునట్టుల ఒక విడిదిని నిర్మింపచేయుడని భర్తను కోరింది. మాధవి మాటలను మాధవుడు విన్నాడు. అందమైన విడిది నిర్మాణమును నిర్మింపజేయ దేవతా శిల్పియగు మయుని పిలిచినాడు. మద్దికెర ప్రాంతం మాధవికి నచ్చిందని అది తనకొక విహార ప్రాంతవనంగా ఉండాలని తన మగడైన విష్ణువును కోరింది. విష్ణువు మయుని పిలిచి మా దంపతులు విహరించుటకొక అందమైన ఉద్యానవనమును అలాగే మమ్ము దర్శించుటకు వచ్చే భక్తులకు విడిది చేయుటకు తగిన వసతులను మాకును,లోకభక్తులకును తగిన భవనములు నిర్మించాలని కోరినాడు. దేవతా శిల్పియగు మయుడు ఆ ప్రాంతమును ఒక అందమైన పురముగా నిర్మించదలచాడు. తగినట్లు నీటివసతిని ఏర్పాటు చేయదలచి విష్ణువును గంగ కావలెనని కోరినాడు. తన పాదం నుండి పుట్టిన గంగ ఒక పాయ అచట పుట్టునట్లు చేశారు. దీంతో నీటి సమస్య తీరింది. దానికి అనుగుణమైన చెరువును మయుడు మొదట నిర్మించాడు. మయుడు మాధవి కోరినట్లుగా ఆ భృగువిచ్చినచోట అందమైన విడుదులను, ఉద్యానవనాలను, జలాశయాలను, వాహనాల పార్కింగ్‌లను మాధవి కోసం శిల్ప కళాలంకృతమైన నివాస భవనమును నిర్మింపతగిన వాస్తు పూర్ణ పథకంను తయారు చేసుకున్నాడు. విష్ణువు తన పాదం నుండి గంగను వదిలినాడు. గంగ భద్రత కోసం మయుడు తటాకమును నిర్మించాడు అని వీరి గ్రంధం తెలుపుతుంది. ఏదేమైనప్పటికీ ఈ చరిత్ర ఎందుకు చెప్పాల్సి వచ్చిందనగా ఫిబ్రవరి 6,7తేదీల్లో నిర్వహించు మద్దమ్మ జాతర సందర్భంగా తెలియపరచడం జరిగింది.

# వాలెంటరీ వ్యవస్థను విమర్శించడం తెదేపాకు తగదు




**వెలుగోడు, జనవరి 20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వాలెంటరీ వ్యవస్థ దేశానికే అదర్శమని వెలుగోడు మండల వైకాపా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వేల్పుల జైపాల్, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్‌సులేమాన్ మాట్లాడుతు గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థతోనే గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యపాలన రాష్ట్రంలో కొనసాగుతున్నదని, రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తెలుగుదేశం పార్టీ వాలెంటరీ వ్యవస్థను విమర్శించడం తగదన్నారు. వైకాపాలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్దమన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని అందరు సంతృప్తి కరంగా ఉన్నారని, రాబోయే ఎన్నికలలో టి.డి.పి.కి డిపాజిట్లు కూడ రావని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గంలో రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహారించడం తగదన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తెలుగుగంగా ఆయకట్టు రైతులకు ఏప్రిల్ ఆఖరి వరకు సాగునీరు అంధిస్తామని చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు. టి.డి.పి.నాయకులు రైతులను రెచ్చగొట్టిన వారు నమ్మే పరిస్థితి లేదని రైతులు ఎండకారు పంట వేసుకునేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారని, రైతులు ఎలాంటి అపోహాలు లేకుండా తమ పంటలను సాగు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో నాగేశ్వర్‌రెడ్డి, షంషీర్‌ఆలీ పాల్గొన్నారు.

# జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలి



**ఆస్పరి,జనవరి 20,ప్రభాతవార్త :** జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి,పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి,సీనియర్ నాయకులు బ్రహ్మయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ పోరుబాట మహాధర్నా వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి,ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం జరిగిందన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1లక్ష80వేలు ఏ మాత్రం సరిపోవని ఇంటి నిర్మాణం పూర్తి కావాలంటే రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. జగనన్న కాలనీల్లో తాగునీరు,రోడ్లు,డ్రైనేజీ కాలువల నిర్మాణంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆద్వర్యంలో పోరుబాట చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 17 నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ,30న లబ్దిదారులతో కలిసి మండల,నియోజకవర్గ, జిల్లా కేంద్రాలలో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమాలు,22న విజయవాడలో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉరుకుందు,ఈరన్న,రామచంద్ర,ఏఐవైఎఫ్ నాయకులు రంగస్వామి,సురేంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వలసల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

– పిడి అమర్‌నాథ్‌రెడ్డి



**గోనెగండ్ల,జనవరి 20,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల నుండి వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండ ఉండేందుకు ఉపాధి హామీ పథకం నుంచి అన్ని చర్యలు తీసుకుంటున్నామని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. పంట కాలువ పనులు ఎలా సాగుతున్నాయి కూలీలకు కూలీ డబ్బులు గిట్టుబాటు అవుతుందా..లేదా..అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదోని డివిజన్‌లో ఇటీవల ఎక్కువగా వలసలు వెళుతున్నట్లు కొందరు పిడి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ బొజ్జయ్య,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# పండ్లతోటల పెంపకంతో ఆర్థిక లాభాలు

**దేవనకొండ,జనవరి 20,ప్రభాతవార్త :** రైతులు పండ్ల తోటలు సాగు చేయడం వల్ల ఆర్థిక లాభాలు పొందవచ్చని డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో హార్టికల్చర్ కింద సాగుచేసిన చినీ తోటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా హార్టికల్చర్ కింద ఇచ్చే చినీ,జామ, సపోటా పండ్ల తోటలను సాగు చేయాలన్నారు. అలాగే జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని జాబ్‌కార్డు కలిగి ఇంటి ఆవరణం ఉన్న వారికి 5మునగ మొక్కలు ఇస్తామని ఆసక్తి ఉన్న వారిని గుర్తించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ కృష్ణమూర్తి,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# శింగవరం, కడమకాల్వలో పశువైద్యశిబిరం

**బండిఆత్మకూరు, జనవరి 20, ప్రభాతవార్త:** శింగవరం,కడమకాల్వ గ్రామాల్లో పశువైద్యాధికారి గౌసియాబేగం అద్వర్యంలో శు క్రవారం పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా పాడిరైతులకు ప్రస్తుత కాలం దోమలకాలం పశువులకు దోమతెరలు ఏర్పాటు చేయాలని, గొంతువాపు, లంపిస్కిన్‌వా ్యధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. పశువులకువచ్చే వివిధ రకాల వ్యాధులపై పాడిరైతులకు అవగాహన కల్పించారు.పాడి రైతులు తమ పశువుల నిత్యపరిశీలనలో ఉంచాలన్నారు. వాటికి వ్యాధులు సోకినట్లు అనుమానం కలిగితే వెంటనే పశువైద్యశాలకు తీసుకువచ్చి వైద్యులకు చూపించి వైద్యపరీక్షలు చేయించాలని సూచించారు. అనుకోకుండా ఏదైనా పశువు మృతిచెందిదే సంబంధిత పశువైద్యులను సంప్రదించాలన్నారు. తదనంతం పశువులకు లంపిస్కినల్ వ్యాక్సిన్లు, టీకాలు వేశారు. పశువైద్యులు ఎస్ఎన్ బాష, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

– ఐఎంఎ రాష్ట్రశాఖ అధ్యక్షులు



**నంద్యాల హాస్పటల్, జనవరి 20, ప్రభాతవార్త:** నంద్యాల ఎస్‌బిఐ కాలనీలో ఉన్న బాష్యం స్కూల్‌లో అంతర్గత క్రీడాపోటీలు ఘనంగా నిర్వహించారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ, జిల్లా క్రీడాధికారి నరసింహారాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డా.రవికృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. జిల్లా క్రీడాధికారి నరసింహారాజు మాట్లాడుతూ క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని క్రీడల్లో పాల్గొంటే విద్యార్థులు, శారీక, మానసిక దారుఢ్యం ఇనుమడిస్తుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ వాణణ మాట్లాడుతూ పిల్లల మనోవికాసానికి చదువుతో పాటు ఆటలు కూడ ముఖ్యమని అందుకే బాష్యం స్కూల్ పిల్లలను చక్కటి చదువుతోల పాటు ఆటపాటలను కూడ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బాష్యం పాఠశాల జోనల్ అధికారి అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజచక్రవర్తి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు మద్యం,మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు వివరించాలి

**ఆలూరు,జనవరి 20,ప్రభాతవార్త :** యువతకు మద్యం,మత్తు పదార్థాలు,డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి వివరించేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆలూరు సెబ్ సిఐ వెంకట్ డివైఎఫ్ఐ నాయకులకు సూచించారు. శుక్రవారం డివైఎఫ్ఐ 2023 క్యాలెండర్‌ను సెబ్ సిఐ వెంకట్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ సేవా కార్యక్రమాల ద్వారా దుప్పట్లు పంపిణీ,కరోనా కష్టకాలంలో మృతదేహాలు తరలింపు,నిత్యవసర సరుకుల పంపిణీ,కరోనా ఐసొలేషన్ సెంటర్‌లో వాలంటరీలుగా పని చేశారని అలాగే మహానీయుల వర్థంతులు,జయంతుల సందర్భంగా రక్తదానం చేయడం,మొక్కలు నాటడం,చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఇలా అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా మాట్లాడుతూ దేశంలో యువతకు అన్నిరంగాల్లో అవకాశం కల్పించి అభివృద్ధి చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారం దిశగా అనేక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిందన్నారు. దేశంలో ఎక్కడైనా ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు విరాళాలు సేకరించి నష్టపోయిన వారికి అందేలా కృషి చేసింది డివైఎఫ్ఐ అన్నారు. కళా నైపుణ్యాన్ని,క్రీడా నైపుణ్యాన్ని కలిగిన యువతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దింది డివైఎఫ్ఐ అని తెలిపారు. యువత డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే ప్రతిఒక్క కార్యక్రమంలో పాల్గొని సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రంగస్వామి,పంపాపతి,విరుపాక్షి,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చక్కటి ప్రణాళికలతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

– సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ వేణుగోపాల్

**చిలకలడోణ(మంత్రాలయం),జనవరి 20,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు వేసే చక్కటి ప్రణాళికలతోనే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ కె.వేణుగోపాల్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఉన్న కెజిబివి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సబ్జెక్ట్ టీచర్లకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుందన్నారు.పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే సిలబస్ సకాలంలో పూర్తి చేయుట,పున:శ్చరణ తరగతుల నిర్వహణ,సాధనా పరీక్షల నిర్వహణ,వెనుకబడిన విధ్యార్థులకు ప్రత్యేక శిక్షణ అమలు,స్టడీ అవర్ ్స నిర్వహణ మొదలగు వాటిపై చక్కటి ప్రణాళికను తయారు చేయాలన్నారు.తద్వారా పదవ తరగతి పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ ఓరియెంటేషన్ కార్యక్రమంలో విషయ నిపుణులు ఇచ్చే సలహాలు,ప్రశ్న పత్రాల విశ్లేషణ,కాఠిన్యత అంశాలను సులభమైన రీతిలో బోధించే విధానాలు,ముఖ్యమైన అంశాలను గుర్తించుకునే చిట్కాలు మొదలయిన వాటిపై సలహాలు,సూచనలు తెలియజేస్తారన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ నెల 21వ తారీఖున జిల్లాస్థాయిలో 317 మంది ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విషయ నిపుణులు,వసతి గృహ అధికారులతో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.స్టడీ మెటీరియల్,ప్రాక్టీస్ మెటీరియల్ రూపొందించిపదవ తరగతి విధ్యార్థులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిని ్సపల్ శాంతి,జిసిడిఓ సునీత,రిసోర్ ్స పర ్సన్ ్స శ్రీదేవి,ప్రవీణ,నళిని, శ్రీవాణి,మోహన్‌బాబు,శ్రీదేవి,సుందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులపై వైకాపా నాయకుల వరుసదాడులకు నిరసనగా ధర్నా-బిజెపి

**వెల్దుర్తి,జనవరి20,ప్రభాతవార్త :** బిజెపి నాయకులపై వైకాపా నాయకులు వరుసదాడులకు నిరసనగా స్థానిక తహశీల్దార్ కారా ్యలయం ఎదుట మండల బిజెపి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రంగగౌడ్,బిజెపి ఓబిసి మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ బి.మురళినాయుడులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండల నాయకులతో కలిసి వారు తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో,జిల్లాలో బిజెపి నాయకులపై వరుసదాడులు ఎక్కువ అయ్యాయన్నారు.జిల్లాలోని మంత్రాలయం నది చాకి గ్రామంలో శివనారాయణ అనే బిజెపి నాయకున్ని హత్య చేశారన్నారు.పత్తికొండ అసెంబ్లీ ఒబిసి మోర్చా రాష్ట్ర నాయకులు రంజిత్ కుర్ని కారుపై వైకాపా అనుచరులు రెండు సార్లు దాడి చేసి కారు అద్దాలను పగుల గొట్టారన్నారు.గత వారం రోజుల కిందట వెల్దుర్తి మండలంలోని శ్రీరంగాపురం గ్రామాంలో మండల బిజెపి అధ్యక్షులు కోటి యాదవ్‌పై వైకాపా నాయకులు దాడి చేసి చేయి విరగొట్టడం జరిగిందన్నారు.ఇలా గత 6 నెలల నుంచి వైకాపా నాయకులు బిజెపి నాయకులు,కార్యకర్తలపై దాడులు,హత్యలు చేస్తున్నారన్నారు.ఇలా హత్యలు,దాడులు చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోకుండా అధికార పార్టీ చెప్పినట్లుగా తమ వారిపైనే కేసులు పెడుతున్నారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా పోలీసు అధికారులు పట్టించుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు.అనంతరం వారు తహశీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు రామానాయుడు,నాగమద్దయ్య, శ్రీను,షేక్షావలి,తిరుపాలు, మద్దమ్మ, లలితబాయి,నాగన్న,ఈరన్న,సలాంబాష తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు




**ఆదోనిటౌన్, జనవరి20, ప్రభాతవార్త ;** ఆదోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ బస్టాండులో ఉచిత డయాబెటీస్ నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. బస్టాండులో ఉన్న ప్రయాణికులకు, డ్రైవర్‌లకు, స్థానికులకు వైద్యులు డా.గోపీనాథ్, క్రిష్ణమూర్తిలు చక్కెర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి వారికి తగిన జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ అసోసియేషన్ సెంట్రల్‌కమిటీ మెంబర్‌లు డా.గోపీనాథ్, క్రిష్ణమూర్తి మాట్లాడారు. మనదేశంలో చక్కెర వ్యాధిగ్రస్తులు రోజురోజుకు పెరిగిపోతున్నారన్నారు. ఆ లక్షణాలు వచ్చిన వెంటనే రోగులు డాక్టర్‌లను సంప్రదించాలన్నారు. అప్పుడప్పుడు రోగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. చక్కెరవ్యాధి వచ్చినట్లు మనకు తెలియదని, అలాగే నిర్లక్ష్యం చేస్తే కిడ్నీలు, రక్తనాళాలు, కళ్లు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. తినే ఆహారంలో మార్పులు చేసుకుంటూ ఒక అరగంట వ్యాయామం చేస్తే వ్యాధిని నియంత్రించవచ్చని సూచించారు. ఈ శిబిరంలో 120 మంది నిర్ధారణ పరీక్షలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఉషారావు, సెక్రటరీ కిరణ్‌కుమార్, జిల్లా చైర్‌పర్సన్ ప్రసాద్‌రావు, లయన్ ్స క్లబ్ జిల్లా చైర్‌పర్సన్ ప్రసాద్‌రావు, పట్టణ అధ్యక్షుడు ధర్మారెడ్డి, సభ్యులు వన్నపురాజు, గోవిందరావు పాల్గొన్నారు.

# వైసిపి బాదుడే..బాదుడుకు.. సామాన్యుల బ్రతుకు కష్టతరం..

– టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు



**తుగ్గలి,జనవరి 20,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి,విద్యుత్ చార్జీలు,నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలపై బాదుడే..బాదుడుతో..పాటు,కొత్త కొత్త నిబంధనలతో లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని టిడిపి మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకట రాముడు చౌదరిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆ గ్రామ టిడిపి నాయకులు,డీలర్ తిమ్మప్ప,సలింద్ర,ఎల్లప్ప యాదవ్‌లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నిరకాల ధరలను పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పెరిగిన ధరలతో పేదవాడి బ్రతుకు దుర్భరంగా మారిందన్నారు. దీంతో పాటు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు లేనిపోని నిబంధనలను పెట్టి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా దూరం చేస్తోందని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. గ్రామాల్లో టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి తప్ప వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి ఓటు వేసిన వారు కూడా ఎన్నికలు వస్తాయని ఎదురు చూస్తున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి కృష్ణ,హనుమప్ప,అరవిందు, శాంతమూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

# వైకాపా హయాంలో అరాచకాల పర్వం



**మద్దికెర,జనవరి 20,ప్రభాతవార్త :** వైకాపా హయాంలో అరాచకాల పర్వ కొనసాగుతుందని బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బిజెపి ఆద్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైకాపా నాయకుల అరాచకాల పర్వం ఇలాగే ఉంటే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారన్నారు. జిల్లాలో కౌతాళం మండలం నదిచాగి గ్రామంలో శివకుమార్‌గౌడ్ అనే బిజెపి కార్యకర్తను మొన్న హత్య చేస్తే గడప గడపలో మంత్రి నియోజకవర్గమైన ఆలూరులోని గంజహళ్లి గ్రామంలో బిజెపి కార్యకర్త అభివృద్ధి పనులు ఎక్కడ చేశారని నిలదీస్తే ఈ ఆర్ఎస్ఎస్,బిజెపి నాయకులు,కార్యకర్తల మాటలు నమ్మకండి అంటూ అందరి ఎదుటే భయపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడుపై అత్యాయత్నానికి పాల్పడి గాయాలపాలు చేస్తే భాదితుడికి అండగా ఉండాల్సిన పోలీసులు ఇరువర్గాలపై కేసు నమోదు చేయడం,వైకాపా వారు చేస్తున్న అక్రమాలు, అవినీతి,అన్యాయాలను ప్రశ్నిస్తే వారిపై భౌతిక దాడులతో పాటు హత్యాయత్నాలు,హత్యలకు పాల్పడటం ఆంధ్ర రాష్ట్రం కూడా గతంలోని బీహార్‌ను తలపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చ శంకర్‌బాబు,మండల ప్రెసిడెంట్ జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పిరమిడ్ ధ్యాన మందిరం కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించిన ఆర్డీఓ దాస్



**మిడుతూరు, జనవరి20, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామ పరిధిలోని గట్టు ప్రాంతంలో పిరమిడ్ ధ్యాన మందిరం, వృద్ధాశ్రమం ఏర్పాటు కోసం గుర్తించిన స్థలాన్ని శుక్రవారం ఆర్డీఓ దాసు పరిశీలించారు. గత గురువారం పిరమిడ్ సంస్థ ప్రెసిడెంట్ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ శివరాజు, సెక్రటరీ శరత్‌కుమార్‌లు తహసీల్దార్ సిరాజుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఆర్డీఓ దాసు, గ్రామ సర్పంచ్ ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, నాగలూటి గ్రామ పరిధిలో రెవెన్యూ అధికారులు గుర్తించిన ప్రాంతాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌కు సంబంధిత స్థల నివేదికను పంపుతామని అందరికీ ఉపయోగపడే పనులకు ప్రభుత్వం, అధికారులు సహకరిస్తామని ఆర్డీఓ దాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిరాజుద్దీన్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, చిన్నపుల్లారెడ్డి, రామ్‌భూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కరీం, సీనియర్ అసిస్టెంట్ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు లేవు.. చేసిన పనులకు బిల్లులేవి..!?

**పత్తికొండ,జనవరి 20,ప్రభాతవార్త :** నిధులు లేవు..చేసిన పనులకు బిల్లులేవని.. వార్డుమెంబర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ కొమ్ముదీపిక ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఈఓ నరసింహులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సర్పంచ్ సలహాదారు,మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో వార్డుమెంబర్లు మాట్లాడుతూ గతంలో చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు రాలేవని దాదాపు రూ.10లక్షల నుండి రూ.30లక్షల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయని వార్డుల్లో పనులు చేయాలంటేనే భయంగా ఉందని వార్డులో ప్రజల దగ్గరకు వెళ్లాలంటే ముఖం చెల్లడం లేదన్నారు. కొత్త నిధులు వస్తే వార్డుల్లో పనిచేయడానికి వీలుగలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీకి వచ్చిన సమస్యలను ఈఓఆర్‌డి నరసింహులు,సర్పంచ్ కొమ్ము దీపికలు సర్వసభ్య సమావేశం నందు వివరిస్తూ పట్టణం నందు అనేక వీధుల్లో కాలువలపై ఆక్రమణలు జరుగుతున్నాయని, జరిగాయని తక్షణమే అక్రమ కట్టడాలను తొలగించాలన్నారు. లేనిపక్షంలో పంచాయతీ సిబ్బంది తొలగించుకుంటూ వెళ్తుందని అలాగే పట్టణంలో అనేక చోట్ల నూతన గృహాలు కట్టుకుంటుండగా వాటికి పంచాయతీ అప్రువల్ తీసుకోకుండానే కట్టుకుంటున్నారని కట్టుకున్న తర్వాత గ్రామ పంచాయతీ హౌసింగ్ నెంబర్ కోసం పంచాయతీ దగ్గరకు వస్తున్నారని అలా చేసిన వాళ్లకు గ్రామ పంచాయతీ ఫైన్ విధిస్తుందని అప్పుడు అప్రువల్ కంటే అధికమైనటువంటి చెల్లించాల్సి వస్తుందని కావున కచ్చితంగా గ్రామ పంచాయతీ అప్రువల్ తప్పనిసరిగా తీసుకుంటే మంచిదన్నారు. అనంతరం నాగరత్నమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మనుగడ సాగించాలంటే పట్టణంలో ఉండే ప్రతిఒక్కరు ఇంటి,నీటి పన్ను త్వరగా కట్టాలన్నారు. పట్టణంలో కొత్త పనులను గ్రామ పంచాయతీకి నిధులు రాగానే మొదలు పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లీలావతి,వార్డుమెంబర్లు పాలభాషా,బండి మస్తాన్,టైలర్ షేక్షావలి,అహ్మద్, లింగన్న,రామాంజి,టైలర్ రంగన్న,సుంకన్న,లైట్ నాగరాజు,శీను,పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

# వైసీపీ పార్టీ దౌర్జన్యాలు నశింపజేయాలి

– బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ

**కౌతాళం, జనవరి20, ప్రభాతవార్త ;** బీజేపీ రాష్ట్ర పార్టీ, జిల్లా పిలుపు మేరకు కర్నూలు జిల్లాలో బీజేపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులపై వైసీపీ పార్టీకి చెందిన కార్యకర్తలు దాడులకు పాల్పడుతుండడం వల్ల శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రం ఇవ్వాలని జిల్లా పార్టీ ఆదేశాల మేరకు కౌతాళం మండల అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ రమేష్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. హాజరైన కర్నూలు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మరియు ఆలూరు నియోజకవర్గ ఇన్ చార్జి అక్కమ్మ తోట రామకృష్ణ నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కమ్మతోట రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బీజేపీ కార్యకర్తలపై మరియు నాయకులపై వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో మళ్లీ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు ఎవరైతే దాడులకు పాల్పడినారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామన్నారు. బీజేపీ మండల నాయకులు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, బీజేపీ ఎస్సీ మోర్చా మండల నాయకులు కురవల్లి బాబు, ఓబీసీ జనరల్ సెక్రటరీ నాగిరెడ్డి, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి మల్లేష్ , బీజేపీ జిల్లా యువ మోర్చా కార్యదర్శి రామంజి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తా ; ఆర్డీఓ



**మిడుతూరు, జనవరి20, ప్రభాతవార్త ;** నేను డివిజన్ అధికారిని అయినా సెల్‌ఫోన్‌లో ఫేస్ హాజరు వేశాకే క్యాంపులకు బయలుదేరుతాను, అంతేకానీ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తానని ఆర్డీఓ దాసు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నాగలూటి గ్రామ సచివాలయాన్ని ఆర్డీఓ దాసు ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై మండిపడ్డారు. గ్రామ సచివాలయ హాజరు తెలిపే రికార్డును పరిశీలిస్తూ అధికారుల విధుల గురించి అడిగి తెలుసుకుంటూ ఎవరు ఇస్తారు సెలవు ఏయే అధికారం ఉంది, పంచాయతీ కార్యదర్శికి సెలవు ఇచ్చే అధికారం లేదు, ఆయన మీలాంటి అధికారినే ఆయనకు ఏమీ అధికారం ఉంది జిల్లా కలెక్టర్ చెప్పినా వినరు సరు క్యులర్ చూడరు వారి హెడ్ ఒకరే ఇవ్వాల, ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అధికారులకు డీఎంఅండ్‌హెచ్‌ఓ లీవు మంజూరు చేయాలి మీరు ఇంకా పాత పద్ధతుల్లోనే ఉన్నారు. ఇష్టం వచ్చినట్లు సెలవులు పెడితే రాజీనామా చేసి వెళ్లమన్నారు. జిల్లా కలెక్టర్, అదేవిధంగామహిళ కానిస్టేబుల్‌తో మాట్లాడుతూ సారాబట్టీలు ఎక్కడ ఉన్నాయో తెలుసా, సారా అమ్ముతున్నారా, మీకు డైరీ ఉందా అని ప్రశ్నించగా తాము ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని కానిస్టేబుల్ బదులుగా ఇవ్వగా, మీరు జీతం తీసుకునేది ఫిర్యాదు ఇవ్వడానికి కాదు మీ విధులు మొత్తం నాకు తెలుసు, నీ దగ్గర ఏ సమాచారం లేదని, నాకు తెలుసు, కేసుల వివరాలు ఉన్నాయా, బాల్యవివాహాలు జరుగుతున్నాయా సర్వే ఎక్కడ గ్రామంలో వీధుల్లో పాఠశాలల్లో ఈవ్‌టీజింగ్ జరుగుతుందా వీటన్నిటికీ సంబంధించిన గ్రామ సమాచారం మొత్తం వివరాలు ఉండాలి, ప్రభుత్వానికి మాటలు కాదు డైరీ ఉండాలి నేను డివిజన్ మెజిస్ట్రేట్‌ను ఎవరిపైనా అయినా చర్యలు తీసుకునే అధికారం నాకుందని చెప్పారు. ఇక నుంచి ఎవరివైనా పంచాయతీ కార్యదర్శి సెలవులు మంజూరు చేస్తే అతనిపై చర్య తీసుకోవడమేగాకుండా సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. తాను డివిజన్ అధికారిని అందరూ నా ఆధీనంలో పని చేయాలన్నారు. అందరిపైనా నాకు అధికారాలు ఉంటాయన్నారు. సెల్ ఓపెన్ చేస్తే విధుల గురించి చూడండి కానీ మీరు గేమ్ ఆడుకోవడానికి సెల్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వ్యవస్థను ప్రజలకు చేరువలో ఉండాలని ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిందని, కానీ గ్రామ సచివాలయంలో పనులు జరగకుండా మా దగ్గరికి ప్రజలు ఎలా వస్తున్నారని ప్రశ్నించారు. కార్యాలయాలకు వచ్చిన అర్జీదారులను మర్యాదపూర్వకంగా పలకరించి కుర్చీలో కూర్చోపెట్టాలన్నారు. మనమంతా ప్రజలకు సేవ చేయడానికి వచ్చాం, మనంతా ప్రజలకు కావాల్సిన పనులు చేస్తే ఇబ్బందులు ఉండవని ఆర్డీఓ సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉషారాణి, సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, తహసీల్దార్ సిరాజుద్దీన్, చిన్నపుల్లారెడ్డి, భూపాల్‌రెడ్డి, కరీం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22న పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష

### - గంట ముందే విద్యార్థులు కేంద్రాల్లో ఉండాలి



పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్‌రిక్రూట్‌మెంట్ బోర్డు అధ్వర్యంలో ఈనెల 22వ తేది ఆదివారం పోలీస్‌కానిస్టేబుల్ (సివిల్స్ ఎపీఎస్పీ) అభ్యర్థులకు ప్రిమిలీనరీ రాతపరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గవర్నర్ ప్రొగ్రామ్ అనంతరం పట్టణంలోని 33 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. శాంతిరాం ఇంజనీరింగ్‌కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని అకస్మికంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా సిసి కెమెరాల పనితీరుపై నిఘా పెట్టారు. నంద్యాల పట్టణంలో 28 పరీక్ష కేంద్రాలు, పాణ్యం ఆర్‌జిఎం కళాశాలలో 5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని సూచించారు. పరీక్ష రాసేందుకు వచ్చే అభ్యర్థులకు అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద డిఎస్పిస్థాయి అధికారి ఫ్లైయింగ్ స్క్వాడ్‌లో పర్యవేక్షిస్తామన్నారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు ఉంటుంది. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌లతో పాటు గుర్తింపుకార్డుతో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్నులతో హాజరుకావాలి. పరీక్షకు వచ్చే యువతీ యువకులు సెల్‌ఫోన్‌లు ఇతర వస్తువులు పరీక్షహాల్‌లోకి అనుమతించబోరు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, పోలీస్‌యాక్టు అమలులో ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్‌సెంటర్లు, బుక్‌స్టోర్‌లో మూసివేయాల్సి ఉంటుంది. 327 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ డిఎస్పి మహేశ్వర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి సిఐ దస్తగిరిబాబు, రిజినల్ కో-ఆర్డినేటర్ డా.ఆశోక్, పాణ్యం సిఐ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ సుధాకర్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి- సీఈఓ తిరుమలరెడ్డి

**ఎమ్మిగనూరు.జనవరి20 ప్రభాతవార్త:** క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రావూస్ డిగ్రీ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఉప్పర కళ్యాణ మండపంలో రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ ధూంధాంగా నిర్వహించుకొన్నారు. ముందుగా కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సీఓఓ సుజనారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించారు. రావూస్ కళాశాల ఫౌండర్ కీ శే బూదూరు వీరారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఫ్రెషర్స్ పార్టీనుద్దేశించి తిరుమల రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను రావూస్ డిగ్రీ కళాశాల అందిస్తుందని ప్రతి విద్యార్థి సద్వినియేగం చేసుకోవాలని కోరారు. రావూస్ కళాశాల చదువులో ర్యాంకులకు, క్రీడాల్లో పతకాలకు కేరాఫ్ అడ్రస్ అని గుర్తు చేశారు. చదువుతో పాటు ప్రతి ఏడాది ఉద్యోగాల కోసం ప్రత్యేక జాబ్ మేళా క్యాంపులను రావూస్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. క్రమశిక్షణలో సీనియర్ విద్యార్తులు జూనియర్స్‌కు ఆదర్శవంతంగా ఉండాలని కోరారు. ఆటా, పాటలతో విద్యార్థులు అలరించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు పుల్లయ్య, వెంకటేశులు, నూర్‌భాషా, రామకృష్ణ, రాఘవేంద్ర, విజయ్‌కుమార్, విజయరాజు, అన్నపూర్ణ, రాజేశ్వరి, నందిని, మనోవెంకట్, మహనోర్, జయలక్ష్మి, నరశింహుడు తదితరులు పాల్గోన్నారు.




## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**బనగానపల్లెరూరల్,జనవరి20,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సీనియర్ సైంటిస్ట్, కేవీకే హెడ్ జి.ధనలక్ష్మి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి మాట్లాడుతూ నేల యొక్క సారత్వాన్ని కొనసాగించాలంటే ప్రకృతి వ్యవసాయం ముఖ్యమని దీని వల్ల ఖర్చు తగ్గడంతోపాటు నికర ఆదాయం పెరుగుతుందని తెలిపారు.రైతులందరూ కనీసం ఒక ఎకరాలోనైనా ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహించి అనుభవం ద్వారా లాభాలను తెలుసుకోవాలని సూచించారు.అనంతరం శాస్త్రవేత్త బి.బాలరాజు ప్రకృతి వ్యవసాయ పద్దతులను,వివిధ ఉత్పాదకాల తయారి విధానాలను తెలియజేశారు.తక్కువ కూలీలతో ప్రకృతి వ్యవసాయం సాధ్యమన్నారు.ప్రకృతి వ్యవసాయంలో సూక్ష్మజీవుల ఆవశ్యకత,వాటి వృద్ధికి చేయాల్సిన పద్ధతులను వివరించారు.తదనంతరం కల్చర్ల తయారీ,పద్ధతులు స్వయంగా చేసి చూపించారు.రైతులతో చర్చ నిర్వహించి వివిధ పంటలలోని సమస్యలు,పరిష్కారాలను శాస్త్రవేత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో కేవీకే

## ప్రారంభోత్సవానికి నోచుకోని కోట్ల విగ్రహం

### రోడ్డు వెడల్పు కోసం విగ్రహ తరలింపు ఎట్టేకేలకు విజయభాస్కరుని దర్శనం



**ప్యాపిలి జనవరి20(ప్రభాతవార్త):** నిస్వార్థంగా సేవలందించిన జాతీయ నాయకులను స్మరించడం కోసం పట్టణాలలో వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం అనవాయితీ. ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు, స్వాతంత్ర్య సమయయోధులు, దేశం కోసం త్యాగం చేసిన నాయకుల విగ్రహాలను ప్రధాన కూడలి ప్రాంతాలలో ఏర్పాటు చేసి స్మరిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తిరుగులేని నేతగా ముఖ్యమంత్రిగా కోట్ల విజయభాస్కరరెడ్డి సమర్థవంతమైన పాలనను అందించి ఆదర్శంగా నిలిచారు. కర్నూలు జిల్లాలో కోట్ల విజయభాస్కరరెడ్డి అంటే నిజాయితీకి నిదర్శనంగా కోలుస్తారు. అటువంటి మహనేత విగ్రహాలను జిల్లాలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. కోట్ల విజయభాస్కరుడు ప్రాతినిధ్యం వహించిన డోన్ నియోజకవర్గ పరిధిలో మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలో దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పుష్కరకాలమైనప్పటికి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. వివిధ కారణాలు, కుంటి సాకులతో కోట్ల విగ్రహాన్ని ప్రారంభించకుండ పాలకులు, అధికారులు కాలయాపన చేశారు. కోట్ల విగ్రహనికి ఉన్న ముసుగు ఎప్పుడు తోలగిపోతుందో కోట్ల విజయభాస్కరుని దర్శనం ఎప్పుడు కలుగుతుందో అన్న సంశయంలో ఉన్న ప్రజలకు మాత్రం ఎట్టకేలకు శుక్రవారం విజయభాస్కరుడి దర్శనం కలిగింది. ప్రారంభోత్సవానికి నోచుకోకుండ ఉన్న కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహన్ని రోడ్డు వెడల్పు పనులలో భాగంగా సిబ్బంది తోలగించారు. విగ్రహ తోలగింపు చర్యలలో భాగంగా విగ్రహనికి ఉన్న తెరను తీసివేశారు. దీనితో ప్యాపిలి పట్టణ ప్రజలు కోట్ల విగ్రహన్ని తిలకించారు. విగ్రహన్ని ఏర్పాటు చేసిన నిర్వహకులు ప్రారంభం చేయకుండ 12 సంవత్సరాలు కాలయాపన చేశారని, చివరకు రోడ్డు వెడల్పు కోసం ప్రారంభోత్సవానికి కూడ నోచుకోకుండనే కోట్ల విగ్రహన్ని తోలగించే దుస్థితి ఏర్పడిందని కోట్ల అభిమానులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు చెందిన కోట్ల విజయభాస్కరరెడ్డి ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా దేశానికి, రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తించి ఏర్పాటు చేసిన విగ్రహన్ని ప్రారంభం కాకుండనే తోలగించాల్సి రావడం బాధకరం. ఇప్పటికైన జాతీయ నాయకులను అవమానించే రీతిలో విగ్రహలను ఏర్పాటు చేయవద్దని ప్రజలు కోరారు.

## గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం దేశంలోనే అత్యున్నతం

### - గతంలో ఎన్నికలప్పుడే ఎంపీలు, ఎమ్మెల్యేలు వచ్చేవారు

**నంద్యాల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త:** గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమం మనముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం మహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని కుల, మత,ప్రాంత బేద అనే తారతమ్యం లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఉప ముఖ్యమంత్రి, గిరిజనశాఖ మంత్రి రాజన్నదొర పేర్కొన్నారు.శుక్రవారం నంద్యాల జిల్లాలోని గవర్నర్ గిరిజనులతో ముఖాముఖీ కార్యక్రమానికి హాజరైన రాజన్నదొర నంద్యాల నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో రాత్రి 7 గంటలకు గడప గడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈకార్యక్రమం ద్వారా పేదలకు మరింత లబ్దిచేకూరుతుందని పేర్కొన్నారు. ఒకమంత్రి, ఒక ఉపముఖ్యమంత్రి, ఒక ఎంపీ, ఎమ్మెల్యే నేరుగా గ్రామంలోని యోగక్షేమాలు తెలుసుకొని వారి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడం, అందలేదంటే కారణాలు తెలుసుకోవడం తిరిగి వారికి అర్హత ఉంటే



గడప గడప కార్యక్రమంలో వృద్ధురాలికి సంక్షేమంపై ఉప ముఖ్యమంత్రి, గిరిజనశాఖమంత్రి రాజన్నదొర

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వధ్యేయమని పేర్కొన్నారు. గ్రామంలో వున్న ప్రతిఒక్కరికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు సమస్యలు, ప్రజల సమస్యలకే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే ఈప్రభుత్వం పేదలప్రజల ప్రభుత్వమని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి పథకాన్ని దేశంలో ఎక్కడా ఏవరు అమలుచేయలేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి ప్రభాకర్, సర్పంచ్ గోవిందిన్నె లోకేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇవేనా సేవలు..

- :- సమయపాలన పాటించని సచివాలయ ఉద్యోగులు
- :- ఉదయం 11గంటలకు విధుల్లో చేరని వైనం
- :- సచివాలయ సిబ్బంది పనితీరుపై విమర్శలు
- :- సేవలందక నానా అవస్థలు పడుతున్న ప్రజలు
- :- చోద్యం చూస్తున్న అధికారులు




**తుగ్గలి,జనవరి 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్నంపల్లి సచివాలయం ఇది శుక్రవారం ఉదయం 11గంటలైనా ఆ గ్రామ సచివాలయంలో ఇద్దరు ఉద్యోగులు మాత్రమే హాజరయ్యారు. వారిలో ఒకరు ఇంజనీరింగ్ అసిస్టెంట్,మరొకరు సచివాలయ ఏఎన్ఎం తప్ప మిగిలిన సచివాలయ ఉద్యోగులు రాక ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి దీంతో సచివాలయానికి వివిధ పనులపై వచ్చిన వారికి సచివాలయ ఉద్యోగుల కోసం పడిగాపులు తప్పడం లేదు. ప్రజలకు సేవ అందించవలసిన సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రజలకు అత్యంత సులభతరంగా పనులు జరుగుతాయనే ఉద్దేశ్యంతో సిఎం జగన్ సచివాలయ సేవలు ప్రతి గ్రామ పంచాయతీలో అందుబాటులోకి తీసుకొచ్చారు కానీ సచివాలయ సిబ్బంది తమ విధులకు సచివాలయానికి సమయానికి రాకుండ అలసత్వం వహిస్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణుల చెంతకే పాలన అని గ్రామస్వరాజ్యం కోసమే సచివాలయం ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ముఖ్యంగా ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. వచ్చిన వారు క్షేత్రస్థాయి పరిశీలనలు,విధుల పేరిట కొద్ది సమయానికి వివిధ కారణాలతో ఫీల్డ్‌కి వెళ్తున్నామంటూ బయటకు వెళ్లిపోతున్నారు. దీంతో పనుల కోసం వచ్చే వారు గంటల తరబడి అధికారుల కోసం ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రంలో అధికారులు అడుగుతుంటే సచివాలయాల్లో ఉన్నామని లేదా ఫీల్డ్‌పై వెళ్లామని జవాబులు ఇస్తున్నారని తెలుస్తోంది. సచివాలయ ఉద్యోగులు ఎవరికి ఇష్టం వచ్చిన సమయానికి వారు వస్తూ సమయపాలన పాటించకుండ ప్రజలకు సేవలందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని బహిరంగంగా అనుకుంటున్నారు. ప్రతి సచివాలయంలో 370పనులకు సబంధించి జాబ్‌కార్డును ప్రతి సచివాలయంలో ప్రదర్శించడం జరిగిందని కానీ సచివాలయ ఉద్యోగుల నిర్లక్ష్యంతో 1,2 సమస్యలు తప్ప మిగతావాటికి పరిష్కార మార్గం చూపడం లేదనే వ్యాఖ్యలు ఆ గ్రామ ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఆ సచివాలయంలో దరఖాస్తులు స్వీకరించడానికి సిబ్బంది లేనప్పుడు..సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రజలు పెదవి విరుస్తున్నారు. సచివాలయాల తనిఖీల్లో ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే సిబ్బంది సమయానికి రాకపోవడానికి కారణమని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. విధులకు నిర్లక్ష్యంగా హాజరవుతున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోకపోవడంలో అధికారుల మతలబు ఏంటి..?అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సచివాలయాలను తనికీ చేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## వైసీపీకి రోజులు దగ్గర పడ్డాయ్

### - రాష్ట్రాభివృద్ధిని మరిచిన వైసీపీ ప్రభుత్వం

**కౌతాళం, జనవరి20, ప్రభాతవార్త ;** తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని చెప్పి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని, నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని మంత్రాలయం సీనియర్ నాయకులు ఉలిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జి అడివప్ప ఆధ్వర్యంలో మండలంలోని కాత్రికి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడారు. అధికారం వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తానని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్లిబుల్లి మాటలు చెప్పారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగభృతిని రద్దు చేశారన్నారు. వచ్చే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నిరుద్యోగులను వారు కోరారు. నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా



పెంచేసి పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల ప్రజల నడ్డి విరిచాడన్నారు. వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సిద్ధప్ప, రామలింగన్న, మాజీ సర్పంచ్ చంద్ర, మాజీ ఎంపీటీసీ మారెప్ప, నాగరాజు, అయ్యప్ప, లక్కే గోవిందు, మహంతేష్, కాత్రికి ఈరన్న, రహమాన్, గొట్టయ్య, కురువ కృష్ణ, లింగేష్, వలీ, నాగరాజు, శ్రీరామ్, మహబూబ్, వీరలింగా, ఉమేష , టీడీపీ కార్యకర్తలు, బాలయ్య అభిమానులు

## అక్రమ మద్యం అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు - ఎస్ఐ మల్లికార్జున



**చిప్పగిరి,జనవరి 20,ప్రభాతవార్త** మండలంలో కర్ణాటక అక్రమ మద్యం అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ వెంకటయ్య,చిప్పగిరి ఎస్ఐ మల్లికార్జునలు పేర్కొన్నారు. శుక్రవారం చిప్పగిరి,బంటనహాలు గ్రామాల్లో అక్రమ మద్యంపై ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీలో బోయ ఎల్లమ్మ,కొండ రాము, ఇళ్లలో కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో పేకాట,మట్కా,గుట్కా,అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి20,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ,కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## హుసేనప్ప తాత ఉరుసులో కోట్ల సుజాతమ్మ



**దేవనకొండ,జనవరి 20,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో శుక్రవారం శ్రీ హుసేనప్ప తాత ఉరుసు ఉత్సవాల్లో ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన కోట్ల సుజాతమ్మకు తెదేపా నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో భాదపడుతున్న టిడిపి సీనియర్ కార్యకర్త రామగిడ్డయ్యను పరామర్శించారు. అనంతరం గ్రామ నాయకుడు సురేష్ ఇంట్లో జరిగినటువంటి విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్,రంగన్న,వీరేష్, సుభాన్, బండ్లయ్య, గిడ్డయ్య గౌడ్,మస్తాన్,మాజీ సర్పంచ్ నాగరాజుగౌడ్, రాజగోపాల్‌గౌడ్,నాయకులు కురువ సురేష్,వీరన్న,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఉమామహేశ్వర్లస్వామి కళ్యాణం



**బనగానపల్లె, జనవరి20,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటిక్షేత్రంలో మాసశివరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం వేద పండితులు శ్రీ ఉమామహేశ్వరుల కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని వైభవపేతంగా నిర్వహించారు.ప్రదోష పూజల అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నందిమండపం నందు నిలిపి శాస్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు.ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు.ధర్మకర్తల మండలి సభ్యులు,అర్చకులు,ఆలయ సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

**ఆలయానికి వెండిబిందె వితరణ :** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి గుంటూరు జిల్లా నరసరావుపేటకు చెందిన ఎర్రంశెట్టి నాగేశ్వరరావు దంపతులు ఒక కిలో బరువు గల వెండి బిందెను శుక్రవారం ఆలయం వద్ద అర్చకులకు అందజేశారు.ప్రదోష పూజల అనంతరం దాత దంపతులు వెండి బిందెను వితరణ చేశారు.ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఆలయం తరుపున దాతలను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

**కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

కర్నూలు బ్రాంచి, షాపు నెం.18 & 19, 1వ అంతస్తు, టి.జె.షాపింగ్ మాల్, ఆర్.ఎస్.రోడ్, కర్నూలు, ఆం.ప్ర-518004, ఫోన్ : 08518-222335, మొబైల్ : 7625079211 e-Mail : kurnool@canfinhomes.com (CIN No.: L85110KA1987PLC008699)

**స్థిరాస్తి అమ్మకపు ప్రకటన**

[proviso to rule 9 (1)]

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద నిబంధన 9(1) ప్రకారం, బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తి అమ్మకము)

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి** వారిచే భౌతికంగా స్వాధీనత చేసుకోబడి **తేది.14.02.2023** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపాదికపై అమ్మకం జరుపబడును. కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీమతి ఎమ్ కె జయలక్ష్మి మరియు శ్రీ ఎమ్ కె నాగేంద్ర తేది.01.05.2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తములు **రూ.4,10,045/- (అక్షరాల నాలుగు లక్షల పది వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతోసహా. **రిజర్వు ధర రూ.5,60,000/- (అక్షరాల ఐదు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)** ధరావత్తు **రూ.56,000/- (అక్షరాల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే)**

**స్థిరాస్తి వివరములు**

ప్లాట్ నెం.108 నందు స్థలం, సర్వే నెం.264/8, మయూరి గ్రీన్ హిల్స్ ఫేజ్-6, బి తాండ్రపాడు గ్రామం, విస్తీర్ణం : 148.33 చ॥గ॥లు, కర్నూలు. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.107, **ఉత్తరం :** 30 అ॥ల రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.109, **దక్షిణం :** ఇతరుల భూమి.

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : **(www.canfinhomes.com)** నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి **https://www.canfinhomes.com/SearchAuction.aspx**

తేది : 20.01.2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : కర్నూలు | కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

